CAMBRIDGE
International Education

# Cambridge O Level

| | |
|---|---|
| CANDIDATE NAME | |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| CENTRE NUMBER | | | | | | CANDIDATE NUMBER | | | | | |

*0123456789*

**TELUGU** **3214/02**

Paper 2 Reading and Translation **For examination from 2028**

SPECIMEN PAPER **1 hour 45 minutes**

You must answer on the question paper.

No additional materials are needed.

**INSTRUCTIONS**
- Answer **all** questions.
- Use a black or dark blue pen.
- Write your name, centre number and candidate number in the boxes at the top of the page.
- Write your answer to each question in the space provided.
- Do **not** use an erasable pen. Do **not** use correction fluid or tape.
- Do **not** write on any bar codes.

**INFORMATION**
- The total mark for this paper is 50.
- The number of marks for each question or part question is shown in brackets [ ].

| For Examiner's Use | |
|---|---|
| **1** | |
| **2** | |
| **3** | |
| **4** | |
| **5** | |
| **Total** | |

This document has **14** pages. Any blank pages are indicated.

© Cambridge University Press & Assessment 2028 **[Turn over**

v1

1 Read the text. For each question, tick (✓) the box to show the correct answer.

నేనొక విషయం చెప్పాలి: మేము ఒక కొత్త ఇల్లు కొనాలని నిర్ణయించుకున్నాం. ఇప్పుడు మా తల్లిదండ్రులతో నేను మాత్రమే నివసిస్తున్నాను, ఎందుకంటే మా అన్నయ్య యాభై కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజధానికి, ఉద్యోగం కోసం వెళ్ళాడు. ఊరి మధ్యలో ఉన్న మా ఫ్లాట్‌లో ఇప్పుడు మాకు అవసరం లేని గదులు ఉన్నాయి, మరియు మేము పట్టణం బయట ఒక చిన్న ఇంటి కోసం చూస్తున్నాము. కొత్త ఇంట్లో వాహనాల కోసం స్థలంతో పాటు, చిన్న తోట ఉండాలని అమ్మ అంటోంది. మాకు బయట గడ్డి మీద కూర్చోవటానికి చోటు కావాలి. ఇంకా చెప్పాలంటే, నేను చివరికి పిల్లిని పెంచుకోగలుగుతాను, అది బాల్కనీ మాత్రమే ఉన్న ఫ్లాట్‌లో కష్టం. నా తల్లిదండ్రులు మా అమ్మమ్మకి దగ్గరగా ఉండాలని అనుకుంటున్నారు, ఎందుకంటే కొన్నిసార్లు ఆవిడకి సహాయం కావలిసివస్తుంది. - ఆమెకు ఎనభై ఏళ్ళకి పైనే ఉంటాయి! నిన్న నేను అమ్మతో కలిసి తనకి వార్తాపత్రికలో కనపడిన ఒక ఇల్లు చూడటానికి వెళ్ళాను. అది నిజంగా బాగుంది అని నేను అనుకున్నాను, కానీ అమ్మ, కొత్తగా పునరుద్ధరించిన స్నానాల గదిని ఇష్టపడినప్పటికీ, రహదారి చాలా రద్దీగా ఉందని అన్నది.

లూసియా

(a) లూసియా అన్నయ్య ... నివసిస్తున్నాడు.

A వారి తల్లిదండ్రుల ఇంట్లో ☐

B వేరే నగరంలో ☐

C విదేశంలో ☐

[1]

(b) ఇప్పుడు లూసియా ఉండే ఫ్లాట్ ...

A కుటుంబానికి చాలా పెద్దది. ☐

B కొన్నిసార్లు చాలా గోలగా ఉంటుంది. ☐

C కేంద్రం నుండి దూరంగా ఉంది. ☐

[1]

(c) లూసియా తల్లికి ఆమె ... ఇల్లు కావాలి.

A ఇంట్లోనుంచి పని చేయగలిగే ☐

B కారు కోసం చోటు ఉండే ☐

C తోటలో కూరగాయలు పండించగలిగే ☐

[1]

© Cambridge University Press & Assessment 2025 

**(d)** లూసియా ... చేయగలదు.

**A** తోటలో గడ్డిని కోయటం ☐

**B** బయట తోటలో విశ్రాంతి తీసుకోవటం ☐

**C** తోటలో ఆటలు ఆడటం ☐

[1]

**(e)** కొత్త ఇంట్లో, లూసియా ... ఉండాలని ఆశిస్తోంది.

**A** ఒక పిల్లి ☐

**B** ఒక బాల్కనీ ☐

**C** చదువుకోవటానికి చోటు ☐

[1]

**(f)** లూసియా అమ్మమ్మ ...

**A** తల్లిదండ్రులకు సహాయం చేస్తుంది. ☐

**B** ఆవిడకి తోటపని అంటే ఇష్టం ☐

**C** చాలా పెద్దావిడ ☐

[1]

**(g)** నిన్న వాళ్ళు చూసిన ఇంటిని ఎవరు కనుగొన్నారు?

**A** లూసియా అమ్మమ్మ ☐

**B** లూసియా తల్లి ☐

**C** లూసియా తండ్రి ☐

[1]

**(h)** లూసియా తల్లి ప్రకారం, వారు చూసిన ఇల్లు...

**A** చాలా గోలగా ఉంది. ☐

**B** మరమ్మత్తుల పని ఉన్నది. ☐

**C** చాలా ఖరీదైనది. ☐

[1]

[మొత్తం: 8]

Turn over

**2** Read the text. Answer the following questions in **Telugu**.

మీరు వృత్తిపరమైన క్రీడా ఛాయాచిత్ర గ్రాహకుడు కావాలనుకుంటున్నారా? ఇది అందరూ కోరుకునే వృత్తిలా కనిపిస్తుంది కానీ, దీనిలో ఉన్నవారు చాలా కష్టమైన పని అంటారు. అయితే, ఈ ఉద్యోగం మిమ్మల్ని ప్రపంచవ్యాప్తంగా పర్యటించటానికి మరియు పెద్ద క్రీడా కార్యక్రమాలకు కూడా వెళ్ళటానికి అనుమతిస్తుంది. కానీ నిరంతర ప్రయాణాల వల్ల ఇది చాలా అలసట కూడా కలగజేస్తుంది. అంతేకాక, మీ చిత్రాలను కొనుగోలు చేసే సంస్థలు ప్రతిసారీ ఉత్తమ చిత్రాలను ఆశిస్తాయి.

ముఖ్యమైన ఆటల్లో, ఛాయాచిత్రగ్రాహకుల మధ్య పోటీ చాలా బలంగా ఉంటుంది. అయితే, వారు ఒకసారి క్రీడాస్థలమును వదిలి వెళ్తే, ఒకరితో ఒకరు స్నేహంగా ఉంటారు మరియు ఒకరికొకరు మద్దతు ఇస్తారు.
ఈ క్రీడా ఛాయాచిత్ర వృత్తిలోకి రావటం కష్టం కావచ్చు. చాలా పెద్ద క్రీడా కార్యక్రమాలలో, ప్రసిద్ధ ఛాయాచిత్రగ్రాహకులు మాత్రమే నిర్వాహకుల నుండి ప్రవేశ చీటీలను సులభంగా పొందగలరు. దీని అర్థం అవకాశాలు లేవని కాదు – కొత్తవారు పట్టుదలగా మరియు అదృష్టవంతులుగా ఉంటే చాలు!

ప్రారంభంలో, అవకాశం వచ్చేవరకు, ఛాయాచిత్రగ్రాహకుడు చాలా తక్కువ డబ్బు సంపాదిస్తాడు. ఏదో ఒకరోజు మీరు సరైన సమయంలో సరైన స్థలంలో ఉండి, సంవత్సరాల తరబడి అమ్ముడవుతూ ఉండే ఒక అద్భుతమైన ఛాయాచిత్రం తీయవచ్చు. ఇది మీకు ఛాయాచిత్రగ్రాహకుడిగా ఖ్యాతిని ఇస్తుంది.

**(a)** వృత్తిపరమైన ఛాయాచిత్రగ్రాహకులు తమ ఉద్యోగం గురించి ఏమనుకుంటారు?

........................................................................................................................................ [1]

**(b)** వృత్తిపరమైన క్రీడా ఛాయాచిత్రగ్రాహకుల గురించి రచయిత ప్రస్తావించిన మంచి విషయాలు ఏమిటి? **రెండు** వివరాలు ఇవ్వండి.

1 ........................................................................................................................................

2 ........................................................................................................................................

[2]

**(c)** రచయిత ప్రయాణం వల్ల కలిగే ఏ ప్రతికూలతను ప్రస్తావించారు?

........................................................................................................................................ [1]

**(d)** ఛాయాచిత్రగ్రాహకుల నుండి సంస్థలు ఏమి కోరుకుంటున్నాయి?

........................................................................................................................................ [1]

**(e)** ఛాయాచిత్రగ్రాహకులు ఒకరి పట్ల ఒకరు ఎలా ప్రవర్తిస్తారు:

**(i)** ముఖ్యమైన ఆట జరుగుతున్నప్పుడు?

.................................................................................................................................... [1]

**(ii)** ముఖ్యమైన ఆట జరిగిన తర్వాత?

.................................................................................................................................... [1]

**(f)** పెద్ద క్రీడా కార్యక్రమాలలో ప్రసిద్ధ ఛాయాచిత్రగ్రాహకులకు ఎలాంటి ప్రయోజనం ఉంటుంది?

.................................................................................................................................... [1]

**(g)** కొత్త ఛాయాచిత్రగ్రాహకులు విజయం సాధించాలంటే ఏమి చేయాలి?

.................................................................................................................................... [1]

**(h)** మీరు క్రీడా ఛాయాచిత్రగ్రాహకులుగా వృత్తి ప్రారంభించినప్పుడు ఎంత సంపాదించవచ్చు?

.................................................................................................................................... [1]

**(i)** ఉత్తమ ఛాయాచిత్రం తీయటం వల్ల కలిగే **రెండు** ప్రయోజనాలను పేర్కొనండి.

1 ....................................................................................................................................

2 ....................................................................................................................................

[2]

[మొత్తం:12]

Read the following text and then answer **Question 3** and **Question 4** in **Telugu**.

**బహుమతి ప్రదానోత్సవం**

నేను బడిలో ఉద్యోగ అవకాశాన్ని అంగీకరించాలని ఇంకా నిర్ణయించుకోలేదు. కానీ ప్రధానోపాధ్యాయుడు నేను ఉండే బసకి ఫోన్ చేసి నన్ను బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి వ్యక్తిగతంగా ఆహ్వానించారు. ఆ తర్వాత, నేను కాదు అని ఎలా చెప్పగలను? నేను చేరుకునేసరికి విద్యార్థులు అప్పటికే అక్కడ ఉన్నారు. ఈ ముఖ్యమైన సందర్భంలో వారు తమ అత్యుత్తమ దుస్తులను ధరించి, నిశ్శబ్దంగా మరియు మర్యాదగా పాఠశాల వెలుపల వేచి ఉన్నారు. వాళ్ళ తల్లిదండ్రులు వాళ్ళని గర్వంగా చూసుకుంటున్నారు.

బహుమతి ప్రదానోత్సవం, పొడవుగా, సంతోషంగా ఉన్న సంగీత ఉపాధ్యాయురాలు పియానోపై పాఠశాల పాటను వాయించడంతో ప్రారంభమైంది. అది చాలా అందమైన పాట మరియు పిల్లలు దానిని సంతోషంగా పాడారు. తరువాత జాతీయ గీతం, పిల్లలు పతాకం వైపు చూస్తూ నిటారుగా నిలబడ్డారు. వారందరూ ఉత్సాహంగా పాడారు మరియు హృదయాలపై చేతులు పెట్టుకుని, కళ్ళలో నీళ్ళు పెట్టుకున్నారు కూడా, అది చాలా అద్భుతంగా ఉంది. అయితే, సంగీత ఉపాధ్యాయురాలు పియానోను చాలా బిగ్గరగా వాయించారు అందుకే పిల్లలు పాడే పాట వినటం కష్టంగా ఉంది. అయినప్పటికీ, గదిలో గౌరవం మరియు గర్వం చాలా స్పష్టంగా తెలిశాయి, నేను కూడా ఎత్తుగా నిలబడి ఉన్నట్లు అనిపించింది.

సంగీతం ముగిశాకా, పెద్ద పిల్లలు సంవత్సరంలో నిర్వహించిన వివిధ కార్యకలాపాల గురించి మాట్లాడారు. వాటిలో పర్యావరణ దినోత్సవ వేడుకలు, ఫుట్‌బాల్ టోర్నమెంట్లు, సంగీత కచేరీలు, కళా సంఘాలు, ఈత పోటీలు మరియు విద్యా సందర్శనలు ఉన్నాయి. ఉపాధ్యాయులు ఎంత కష్టపడి పనిచేస్తారో చూసి నేను ఆశ్చర్యపోయాను. వారు తమ విద్యార్థుల కోసం ఈ కార్యకలాపాలన్నింటినీ నిర్వహించారు.

తరువాత, బహుమతి ప్రదానోత్సవం: ప్రతి తరగతి నుండి ఉత్తమ విద్యార్థులు లేచి నిలబడి ఒక చిన్న పుస్తకాన్ని అందుకున్నారు. చివరగా, ప్రధానోపాధ్యాయుడు అందరికీ సెలవుదినాలు ఆనందంగా గడపమని శుభాకాంక్షలు తెలిపారు.

"ఆ!, ఇంకొక ప్రత్యేక విషయం! మిస్టర్ బీహారీని పరిచయం చేస్తాను. ఆయన మనతో ఉండటానికి ఫ్రాన్స్ నుండి ఇంత దూరం వచ్చారు. సెలవుల తర్వాత మనతో చేరతారని మేము నిజంగా ఆశిస్తున్నాము." అందరి కళ్ళు నా వైపు తిరిగాయి. "పిల్లలూ, మిస్టర్ బీహారి సెలవుల తర్వాత మనతో చేరి మన బడిలో మనకు సహాయం చేయగలిగితే బాగుంటుంది కదా?"
పిల్లలూ, వారి తల్లిదండ్రులందరూ అందరూ ఒకేసారి బిగ్గరగా చప్పట్లు కొట్టడం ప్రారంభించారు. తన పియానోను మూసివేస్తూ, సంగీత ఉపాధ్యాయురాలు నన్ను ఆలింగనం చేసుకున్నారు. నేను ఆ ఉద్యోగాన్ని అంగీకరించాల్సిందే అని నాకు అనిపించడం మొదలైంది.

**3** Answer the following questions in **Telugu**, using your own words as far as possible.

**(a)** కథకుడు పాఠశాల కార్యక్రమానికి వెళ్లాలని నిర్ణయించుకోవడానికి కారణమేమిటి? (మొదటి పద్దు).

........................................................................................................................ [1]

**(b)** పాఠశాల బయట వేచి ఉన్నప్పుడు పిల్లలు ఎందుకు అంత బాగా ప్రవర్తించారు? **రెండు** వివరాలు ఇవ్వండి. (మొదటి పద్దు).

1 ..............................................................................................................................

2 ..............................................................................................................................

[2]

**(c)** తల్లిదండ్రులు ఆ సందర్భాన్ని శ్రద్ధగా తీసుకున్నారని దేనివల్ల తెలిసింది? (మొదటి పద్దు).

.............................................................................................................................. [1]

**(d)** పాఠశాల పాట పాడటం గురించి పిల్లలకు ఎలా అనిపించింది? (రెండవ పద్దు).

.............................................................................................................................. [1]

**(e)** పిల్లలు జాతీయ గీతం పాడటం గర్వంగా భావించడానికి గల కారణాలు ఏమిటి? **మూడు** వివరాలు ఇవ్వండి. (రెండవ పద్దు)

1 ..............................................................................................................................

2 ..............................................................................................................................

3 ..............................................................................................................................

[3]

**(f)** జాతీయ గీతం ఆలపించే సమయంలో సంగీత ఉపాధ్యాయురాలు దాదాపుగా ఒక సమస్య ఎలా సృష్టించారు? (రెండవ పద్దు).

.............................................................................................................................. [1]

**(g)** సభలో ఏ **రెండు** క్రీడా కార్యకలాపాలు ప్రస్తావించబడ్డాయి? (మూడవ పద్దు).

1 ..............................................................................................................................

2 ..............................................................................................................................

[2]

**(h)** పాఠశాల ఉపాధ్యాయుల గురించి మిస్టర్ బీహారీ ఏమనుకున్నారు? (మూడవ పద్దు).

.............................................................................................................................. [1]

**(i)** ప్రధానోపాధ్యాయుడు పిల్లలకు ఏమి ఇచ్చారు మరియు ఎందుకు ఇచ్చారు? **రెండు** వివరాలు ఇవ్వండి. (నాల్గవ పద్దు)

1 ..................................................................................................................................

2 ..................................................................................................................................
[2]

**(j)** సభలోని ప్రజలు మిస్టర్ బీహారీ వచ్చి పాఠశాలలో పని చేయాలని కోరుకుంటున్నారని ఎలా చూపించారు? (ఐదవ పద్దు).

.................................................................................................................................. [1]

**(k)** సంగీత ఉపాధ్యాయురాలు మిస్టర్ బీహారీని ఇష్టపడుతున్నట్లు ఎలా చూపించారు? (ఐదవ పద్దు).

.................................................................................................................................. [1]

[మొత్తం: 16]

© Cambridge University Press & Assessment 2025

4 Look at the text for Question 3. Identify the word or phrase in the text which means the same as the underlined words:

**(a)** నేను పెళ్ళేసరికి (మొదటి పద్దు)

........................................................................................................................ [1]

**(b)** ఒక అందమైన గీతం (రెండవ పద్దు)

........................................................................................................................ [1]

**(c)** నేను అబ్బురపడ్డాను. (మూడవ పద్దు).

........................................................................................................................ [1]

**(d)** అందరూ నా వైపు చూశారు. (ఐదవ పద్దు).

........................................................................................................................ [1]

[మొత్తం: 4]

© Cambridge University Press & Assessment 2025

5 Translate the following passage into **English**.

మీరు పాల్గొనగలిగే ఒక రచనా పోటీ గురించి నేను మీకు చెప్పాలని అనుకుంటున్నాను. మీకు నచ్చిన అంశంపై కేవలం ఐదు వందల పదాలు లేదా అంతకంటే తక్కువ పదాలలో ఒక చిన్న కథ వ్రాయాలి. ప్రముఖ నటులు దూరదర్శినిలో ఉత్తమ కథలను చదువుతారు.

ఈ పోటీకి మీరు ఎలాంటి కథ వ్రాయవచ్చనే దానిపై ఎటువంటి నియమాలు లేవు - అది డిటెక్టివ్ కథ, భయానక కథ, హాస్య కథ లేదా మీకు నచ్చినది ఏదైనా కావచ్చు. నేను మీకు ఒకే ఒక సలహా ఇస్తాను: విభిన్నమైన పాత్రలు చాలా ఎక్కువగా ఉండకపోవటమే మంచిది ఎందుకంటే కథను అర్థం చేసుకోవడం ప్రజలకు కష్టంగా ఉంటుంది.

మీరు పాల్గొనాలనుకుంటే, దయచేసి శుక్రవారం నాటికి మీ కథలను నాకు ఇవ్వండి.

Up to 5 marks are available for the content of your answer and up to 5 marks for language.

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

..................................................................................................................................................

............................................................................................................................................ [10]

© Cambridge University Press & Assessment 2025 

**BLANK PAGE**

© Cambridge University Press & Assessment 2025 

**BLANK PAGE**

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (Cambridge University Press & Assessment) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

Cambridge International Education is the name of our awarding body and a part of Cambridge University Press & Assessment, which is a department of the University of Cambridge.

© Cambridge University Press & Assessment 2025